Government Degree College, Paderu
Skill Development Centre




Principal of GDC Paderu addressing to MYN trainers



## యువనేస్తం లబ్ధిదారులకు శిక్షణ

పాడేరురూరల్, డిసెంబరు 7: యువనేస్తం పథకంలో నిరుద్యోగ భృతి పొందే యువతీ,యువకులకు ఈనెల 10వ తేదీ సోమవారం నుంచి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.అప్పారావు తెలిపారు. పదో తేదీ సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండు బృందాలకు శిక్షణ అందిస్తామన్నారు. నిరుద్యోగ భృతి పొందుతున్న ప్రతి ఒక్కరూ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు స్కిల్ డవలప్‌మెంట్ కో-ఆర్డినేటర్ డి.దుర్యోధనను 9110732848 నంబరుకు సంప్రదించాలని ఆయన సూచించారు.

Eenadu Paper clipping

# యువనేస్తం లబ్ధిదారులకు శిక్షణ



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ అప్పారావు

**పాడేరు, డిసెంబరు 10:**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముఖ్యమంత్రి యువనేస్తం లబ్ధిదారులకు సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.అప్పారావు మాట్లాడుతూ, యువనేస్తం పథకంలో లబ్ధిదారులైన గిరిజన నిరుద్యోగ యువత, ప్రభుత్వం అందిస్తున్న భృతి, కల్పిస్తున్న శిక్షణ అవకాశాలను సద్వినియోగం చేసుకోని జీవితంలో స్థిరపడాలన్నారు. ఈ శిక్షణకి 47 మంది యువనేస్తం లబ్ధిదారులు హాజరయ్యారు. రోజుకు రెండు బ్యాచ్‌లు చొప్పున ప్రతి రోజు నాలుగు గంటలు చొప్పున పది రోజులుపాటు వారికి అవసరమైన శిక్షణ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్కిల్ డెవలప్‌మెంట్ కో-ఆర్డినేటర్ డి.దుర్యోదన, ట్రైనీ కో-ఆర్డినేటర్ పి.నవీన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

**Andhra Jyothy paper clipping**

# రేపు ఆన్‌లైన్‌లో పరీక్ష

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి యువ నేస్తం కార్యక్రమంలో భాగంగా శిక్షణ పొందుతున్న మొదటి బ్యాచ్ అభ్యర్థులకు ఈ నెల 22న ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించనున్నట్లు పాడేరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అప్పారావు గురువారం చెప్పారు. డిగ్రీ కళాశాలలో వారం రోజులుగా శిక్షణ తరగతులు జరుగుతున్నాయన్నారు. అభ్యర్థులకు గురువారం ఆన్‌లైన్‌లో నమూనా పరీక్ష నిర్వహించారు. సమన్వయకర్త చంద్రిక, అధ్యాపకులు అప్పారావు, దుర్యోధన, గౌరీశంకర్ పాల్గొన్నారు.



పాడేరు డిగ్రీ కళాశాలలో నమూనా పరీక్షకు హాజరైన అభ్యర్థులు

News paper clip in Andhra jyothy




Lecturers with MNY trained candidates

# ముఖ్యమంత్రి యువనేస్తం శిక్షణకు ఆన్‌లైన్ పరీక్షలు



ఆన్‌లైన్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులు

**పాడేరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ముఖ్యమంత్రి యువనేస్తం, ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ శిక్షనలో భాగంగా జవహార్‌నాలెడ్జ్ సెంటర్ ఇంగ్లీషు లాంగ్వేజ్‌లో ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించారు. ఈ ఆన్‌లైన్ పరీక్షలకు మొటది బ్యాచ్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు ఆన్‌లైన్ పరీక్షలకు ఉదయం 10గంటలకు నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ నిర్వహించారు. పరీక్షలకు 38 మంది హాజరుకాగా అందరికీ ఆన్‌లైన్‌లో సర్టిఫికేట్స్ కూడా డౌన్‌లోడ్ చేసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ డాక్టర్ వి.అప్పారావు, కోఆర్డినేటర్ ఎ.రామగోపాల్, సమన్వయకర్త ధుర్యోదణ, గౌరీశంకర్, మురళీధర్, చంద్రిక, గోవిందరాజు, జగదీస్‌బాబు, అప్పలనాయుడు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

Eenadu Paper clipping